# మహాగురు



శ్రీ శార్వరి

# మహాగురు

శ్రీ శార్వరి

ప్రచురణ

**మాస్టర్ యోగాశ్రమం**

**MAHAA GURU**

*"Sri Sarvari"*

Gen. Editor : Dr. VAASILI VASANTA KUMAR
M.A., Ph.D.,

First Edition : May, 2010

**Price : Rs. 100/-**

Published by :
**MASTER YOGAASHRAM**
Plot 89, Krishna Enclave,
Military Dairy Farm Road, Tirumalagiri,
SECUNDERABAD - 500 015.
Phone : (040) 27790094
E-mail : drvaasili@yahoo.co.in
www. masteryogashram.com

Printed by :
**YOGAALAYA**
Plot No. 90, Krishna Enclave,
Tirumalagiri, SECUNDERABAD - 500 015.
Phone : (040) 27796676, 9393933946

# మహాగురు


| | | |
|---|---|---|
| 1. | సప్త పర్ణి | 9 |
| 2. | అనుభవంలో 'కుండలిని' | 20 |
| 3. | నీవు నీవే! నేనునేనే!! | 34 |
| 4. | చక్రవ్యూహం | 47 |
| 5. | పూర్వాపరాలు | 57 |
| 6. | యుగాల గోల | 68 |
| 7. | నగ్న సత్యాలు | 84 |
| 8. | పరమ పురుషులు | 103 |
| 9. | గురుపూర్ణిమ | 131 |
| 10. | గురువులు : శిష్యులు | 153 |
| 11. | శిష్య గురువులు | 179 |

# జస్ట్ ఎ మినిట్

మా రచనలు, ప్రచురణలు ఏవి చదివినా

పాఠకులు చిత్రమైన ఆధ్యాత్మికానుభవాలు పొందడం జరుగుతుంది.

అపూర్వమైన యోగానుభూతులు కలుగుతుంటాయి.

కొందరిలో స్పందనలు,

మరికొందరిలో ప్రకంపనలు కలుగుతుంటాయి.

చదువుతుండగానే ఆవలింతలు వచ్చి,

కళ్లు బరువెక్కి మూతలు పడడం,

ఒక చిత్రమైన ట్రాన్స్‌లోకి వెళ్ళిపోయి

మధుర ప్రశాంతిని అనుభవించడం జరుగుతుంది.

అనేక రకాలైన అతీంద్రియ భావ రూపాలను,

చిత్రాలను దర్శించి తన్మయులవుతారు.

ఈ విచిత్రానుభవాలు, అనుభూతి

పాఠకుల పరిపక్వతకు, సంస్కారానికి, సుకృతికి నిదర్శనం.

అదే యోగార్హత కూడా.

\- శార్వరి



# భయం గుప్పిట్లో

*ఉత్తిష్ఠోత్తిష్ఠ గోవింద, ఉత్తిష్ఠ గరుడధ్వజ ।*
*ఉత్తిష్ఠ కమలాకాంత త్రైలోక్యం మంగళం కురు ॥*

*రేడియోలో వినవస్తున్న సుప్రభాతం నా నిద్ర చెడగొట్టింది.*

*నిద్రమత్తు వదిలింది.*

*నేను భయం గుప్పిట్లో నలిగిపోతున్నాను.*

*నేనే కాదు - ప్రపంచం మొత్తం భయంతో వణికిపోతోంది.*

*ప్రపంచమే కాదు - భగవంతుడూ భయం గుప్పిట్లో నలిగిపోతున్నాడు.*

*ఎన్ని శ్లోకాలు చదివినా భగవంతుడు నిద్రలేచేట్లు లేడు. ప్రపంచాన్ని చూచి మనుషుల వికృత చేష్టలు చూచి, భయపడి పోతున్నా డనిపిస్తోంది.*

*భయం లేని మనిషికి భగవంతుడితో పనిలేదు.*

*అంటే భయం చాటున భగవంతుడు నక్కి ఉన్నాడనే గదా.*

*భయం నుండి విముక్తం కావడానికే భగవంతుని ఆశ్రయించడం.*

*అలాంటి రక్షణ కవచం ఆధ్యాత్మికత.*

*ఆధ్యాత్మికత - పిరికితనానికి అందమైన మరో పేరు.*

*ఎక్కడో చదివిన జ్ఞాపకం.*

*"People want to change every thing and*
*at the same time, want it all to remain the same".*

*చాలా అద్భుతమైన విశ్లేషణ*

*మారాలి అనుకోవడమే తప్ప, మార్పుని ఆమోదించని తత్వం మనది. అన్ని రంగాలలోనూ అదే పరిస్థితి. ఆధ్యాత్మికంగానూ అదే దుస్థితి.*

*నేను మారాలనుకున్నాను, ఏం మారాను?*

మారాలనే అనిపిస్తుంది. పాతను వదలకుండా, కొత్తని ఆమోదించకుండా, మార్పు ఎలా సాధ్యం? మారడం ఎలా వీలు?

★ ★ ★

పుస్తకం అయితే రాశాను గాని ఈ పుస్తకానికి 'ముందు మాటలు' రాయడానికి భయంగా ఉంది. ధైర్యం చాలడం లేదు. 'ముందుమాట' అంటే మరేం కాదు. పుస్తకాన్ని పరిచయం చేయడం. ఏం రాసింది, ఎందుకు రాసింది, సంజాయిషీ ఇచ్చుకోవడం.

అంటే పుస్తకం హృదయాన్ని విప్పి చూపించాలి. పుస్తకం నాది కనుక, నా హృదయాన్ని విప్పి, చదివే వారి చేతికి అందించాలి. అంటే నన్ను నేను నాలుగు పేజీల్లోకి మదించుకోవాలి.

ఎట్లా? ఎలా నన్ను నేను పరిచయం చేసుకోను?

అసలు నాలో ఏముందని? పుస్తకం ఎందుకు రాశానో నాకు తెలుసా?

ధైర్యం లేకపోవడానికి కారణం, ఓటమి భావన ... అభద్రతా భావన చేయవలసిన పని సంపూర్ణంగా చేయలేకపోయానేమోనన్న అనుమానం. అంటే నేను భయం గుప్పిట్లో నలిపోతున్నాననే అర్థం. ఏదో భయం కనిపించకుండా నా వెంటపడి తరుముతోంది. ఉరుముతోంది కలవర పెడుతోంది. పరుగుల తీయిస్తోంది. ఎక్కడికి పారిపోవాలి? ఎక్కడ ఆశ్రయం? అది తెలియకనే నాలోపలికి పరుగు తీశాను. అక్కడా గొప్ప నిరాశ ఎదురైంది. అదీ నా భయానికి అసలు కారణం.

నా నిరాశకు, భయానికి కారణం నా వైఫల్యం కావచ్చు.

నా జీవితంలో మిగుల్చుకున్న శూన్యం కావచ్చు. అవునా? అవునేమో!

★ ★ ★

మనిషి చనిపోయేలోగా, మృత్యువు మూడుసార్లు పలకరిస్తుంది. అయినా మనిషి పట్టించుకోడు. మృత్యువు నీడ చూచి భయపడడు. అది వార్నింగ్ అని అనుకోడు. మొండిగా బ్రతుకుతుంటాడు. తన జీవితంలోకి మృత్యువు ప్రవేశానికి వీలులేనట్లు పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటాడు. తలుపులు, కిటికీలు గట్టిగా మూసి వేస్తాడు. చివరిసారి మృత్యువు ఎలా వస్తుందో, ఏ దారిన వస్తుందో ఎవరికీ తెలియదు. మహామహా మహర్షులు సైతం ఆ ఒక్క రహస్యం కనిపెట్టలేకపోయారు.

నా పుస్తకానికి నేపథ్యం ఎనభై ఏళ్ల జీవితం – నలభై ఏళ్ల సంఘర్షణ. ప్రతి మనిషిలో అని చెప్పనుగాని, నా వంటివారి బ్రతుకుల్లో. అంతరంగ జీవితం, బాహ్య జీవితం అని రెండు పార్శ్వాలుంటాయి. అవి సమాంతరంగా సాగుతుంటాయి. ఒకదాన్ని ఒకటి ఓవర్‌టేక్ (Over Take) చేసినప్పుడు ఘర్షణ తప్పదు. ఆధ్యాత్మిక

జీవితం బాహ్య జీవితాన్ని Over Shadow చేస్తుంది. అంతరంగ జీవనం బయటకు తెలియదు – నివురు కప్పిన నిప్పులా రగులుతుంది. ఎక్సొటిరిక్ జీవితం లోపలకు చూడనివ్వదు. అంతరంగం ఆకాశమంత విశాలం. బాహ్య జీవితం దిగంతాలకు పాకిన నైరాశ్యం. నల్లటి ఆకాశంలో ఎక్కడో మెరిసే నక్షత్రం లాంటి చిరుఆశ.

నా జీవితం ఎక్కడ మొదలైందో నాకు తెలియదు. ఎప్పుడు మొదలైందో తెలియదు. ఎట్లా ముగుస్తుందో తెలుసు. అదే నా జీవిత రహస్యం. అదే ఈ పుస్తకం నిండా, నిండుగా కనీ కనిపించకుండా ఉంది. జీవితం నది లాంటిది. ఏ కొండలపైనో రెండు బండరాళ్ళ మధ్య సన్నని జలధారగా పుట్టి, గుట్టలు, మిట్టలు రాటి పాయగా, చిరు ప్రవాహంగా, మహా నదిగా రూపుదిద్దుకుంటుంది. సాగర సంగమానికి ఉరక లేస్తుంది. వేగిర పడుతుంది. ఇది జీవనది.

**నదీనాం సాగరో గతిః అన్నట్లు ఆత్మ పరమాత్మను చేరడమే జీవన వేదం.**

ఈ పుస్తకం నాది : నేను రాసింది కనుక 'నాది' అని అర్థం కాదు.

ఈ పుస్తకంలో ఉన్నది నేను – నా హృదయం – నా మనస్సు – నా తపన – నా తపస్సు – నా ఆవేదన – నా నిర్వేదం. ఇది నా బాహ్యజీవిత చిత్రణ కాదు. అంతరంగ ఆవిష్కరణ. ఇందులో కథలుండవు, వ్యథలుండవు, సంఘటన లుండవు. అంతరంగ ఆవిష్కరణలుంటాయి. ఇది ఆంతరిక ప్రబంధం (ఈసొటరిక్ వరల్డ్) ఆంతరంగ తరంగం. ప్రతి పుటలోనూ కనిపించని కథలున్నాయి, వినపడని వ్యథ లున్నాయి, కొన్ని కలలున్నాయి. కరిగిపోయిన కలలున్నాయి. మృత్యునీడలున్నాయి. స్వర్గం తాలూకు ఛాయలున్నాయి. భయాలున్నాయి. అభయాలూ ఉన్నాయి. అనంతర యాత్రకు ఆహ్వానాలున్నాయి.

ఈ పుస్తకం రాయడానికి అసలు ప్రేరణ ముచ్చటగా మూడవసారి తొంగి చూచిన మృత్యువు. 'బాగున్నావా?' అని పలకరించిన మృత్యువు.

భయపడకండి. నవ్వకండి, ఇది నిజంగా నిజం.

నాకు చాలా కసిగా ఉంది. లోకంమీద కసికసిగానూ ఉంది.

నా అసహాయతపై కసి. మారలేని లోకంపైన కసి. నా చాతకానితనం మీద కసి.

నా చుట్టూ చీకటిగా ఉంది, భయంగానూ ఉంది.

ఈ చీకటి విడిపోదేమో! అనిపిస్తోంది.

ఇంక తెలవారదేమో! అనుకుంటున్నా.

మనది పుణ్యభూమి. పురిటి నొప్పులు వదలని పుణ్యభూమి. వ్యాస, వాల్మీకి మహర్షులు విశ్వామిత్ర, కపిల మహర్షులు జన్మించిన తపోభూమి మనది. మహర్షులారా! మీరేం చేశారు? నేనేం చేయాలి?

మీలాగా నేనూ ఏదో సాధించాలనుకునే పుట్టాను. కాని, ఏమీ సాదించలేదని పిస్తోంది. మమర్షులంతా ఏం సాధించారు కనుక నేను సాధించడానికి?

గుళ్లు, గోపురాలు, మందిరాలు పెరుగుతున్నాయి. దేవుళ్లు పెరుగుతున్నారు. భక్తులు తండోప తండాలుగా పెరుగుతున్నారు. ఇంకెందుకు ఆరాటం? ఆర్భాటం!

ఏదైనా సాధిస్తే ప్రగతి! ప్రగతి అన్నది ఒక ఎండమావి ... ఇది మృగతృష్ణ. మనిషి బుద్ధి వేల సంవత్సరాల వెనక్కుపోతోంది. అదేనా ప్రగతి?

శ్రీ కృష్ణుడు చెప్పాడు : 'ఉత్తిష్ఠ' అని. అంటే లేచి పరిగెత్తమనా అర్థం? మనిషిలో చైతన్యం మేల్కొనాలి, బుద్ధి జాగృతం కావాలి.

'Awaken' అని ఒకరిని మేల్కొల్పడం కాదు.

గుండె మీద చేయి వేసుకుని మనం చైతన్యం పొందడం.

నన్ను నేను మేల్కొల్పు కోవడం. అదే పుస్తకంలో జరిగిన ప్రయత్నం.

★ ★ ★

ఎవరు ఎన్ని చెప్పినా 'ఆధ్యాత్మికత' అన్నది ముసుగులో గుద్దులాట. అది మృత్యువు విసిరిన ముసుగు. మృత్యువు పరచిన నీడ. అది మృత్యుక్రీడ.

మృత్యువు నీడలో పచార్లు చేయడమే తపస్సు. 'జిజ్ఞాస' అనే పదానికి అర్థం మృత్యువుతో జీవితం ఆడే సయ్యాట.

మనిషి భయం వల్లనే భగవంతుడ్ని స్మరిస్తాడు. మృత్యువు నుండి తప్పించు కోవాలన్న తపనతోనే భగవంతుని ఆశ్రయిస్తాడు.

జీవితానికి, మృత్యువుకు అందనిది ఆత్మ. అందనంత ఎత్తులో ఉండేది ఆత్మ.

గుర్జిఫ్ అనే అధునాతన తత్వవేత్త జీవితాన్ని ఇలా విశ్లేషిస్తాడు.

*There are basically three ways for growth*
*and maintenance of the Soul.*
*1. The way of a Yogi - that of the Mind*
*2. The way of the Monk - that of the Heart*
*3. The way of the Fakir ... comprising the Body.*

ఈ మూడు మార్గాలనూ ఒక్కటిగా చేయడం నాల్గవ మార్గం.

అది శూన్యతకు, మార్మికతకు మధ్య దారి – రహదారి.

ఈ పుస్తకంలో ఏం చెప్పానో నాకు తెలియదు. ఏం రాశానో తెలియదు.

**ఒక మహాగురువు నన్ను ఆవహించి పలికించిన మాటల మూటలు ఇవి.**

**– శార్వరి**

# మహా గురు

## 1. సప్త పర్ణి

**"దే**వుని మీద ప్రమాణం చేసి అంతా నిజమే చెబుతాను, అబద్ధం చెప్పను" అనేవాడు అబద్ధాల కోరు.

**'నేనే దేవుణ్ని ... నేను అవతార పురుషుణ్ణి'** అనేవాడు పచ్చిదొంగ. మహా మోసగాడు.

'జగమంతమాయ' అనేవాడు వేదాంతి, అయినా అవకాశవాది.

"నేను మనిషిని. దేవుడుతో నాకు పనిలేదు. మానవత నాకు చాలు" అనేవాడు నిజంగా మహనీయుడు, నమ్మదగినవాడు.

'మాయ'లోని మర్మం ఎరిగినవాడు యోగి.

**మాయామర్మం ఎరగనివాడు, లోకం పోకడ తెలియనివాడు జ్ఞాని.**

★ ★ ★

అబ్బో! ఎప్పటిమాట! నలభైఏళ్ల క్రిందటి కథ ఇది. నేను యోగంలో చేరి ఉగ్గుపాలు తాగుతున్న రోజులు. ఉడ్డుకుడుచుకుంటున్న రోజులు. కొలమారిన రోజులు. 'మాయలోకం' లోంచి 'యోగమాయ'లోకి తొంగిచూస్తున్న కాలం. ఈ ప్రపంచం వదలి స్వర్గానికి నిచ్చెనలు వేయాలని కలలు కంటూ, బంగారు కలవరింతల చీకటి రోజులు.

ఆనాడు అన్వేషణతో కాలికి తగిలిన ప్రతిరాయిని రత్నం అని భ్రమపడి తీసి కళ్లకు అద్దుకునే అమాయకత్వం. యోగం గురించిన ఏ పుస్తకం దొరికినా, ఒక మంచి వాక్యం కనిపించినా, ఒక మంచి ఆప్తవాక్యం విన్నా ఒళ్లుపులకించి పోయేది. అంతటి తన్మయత. కళ్లుమూసుకుంటే కనిపించేవి పరలోకాలు – పైలోకాలు.

యోగం గురించిన బులపాటం ఒకచోట కాలు నిలవనిచ్చేది కాదు. ఎక్కడ యోగవాణి వినిపించినా అటుకేసి పరుగు.

అప్పట్లో వార్తల్లో కనిపించే పేర్లు, పేపర్లలో కనిపించే ఫొటోలు ప్రధానంగా ఆచార్య రజనీష్, మహర్షి మహేష్ యోగి, శివానంద సరస్వతి, స్వామి చిన్మయానంద, ధీరేంద్ర బ్రహ్మచారి. అడపా తడపా రామకృష్ణ పరమహంస, షిర్డీ సాయి, రమణ మహర్షి, అరవింద యోగి గురించిన రచనలు పత్రికల్లో సాక్షాత్కరిస్తుండేవి. జిడ్డు కృష్ణమూర్తి గురించి బ్లవట్స్కీ గురించి అంతగా తెలిసేది కాదు. వీరంతా లబ్ధప్రతిష్టులు. వీరిలో ఏ ఒక్కరి అనుగ్రహం లభించినా జన్మ ధన్యం అనిపించేది. తర్వాత వచ్చి కలిసినపేరు భగవాన్ పుట్టపర్తి సాయిబాబా. నిజానికి వీరిలో ఏ ఒక్కరి గురించి నాకు పూర్తిగా తెలియదు. వార్తల్లో చూడడం తప్ప. నా వరకు పూనాలోని రజనీష్ ఆశ్రమం మోడరన్ అనిపించింది. అక్కడ అందాలు, ఆనందాలు, సుఖాలు పుష్కలంగా లభిస్తాయని చెప్పగా విన్నాను.

అక్కడి యోగకార్యక్రమాలు ఏవీ నాకు తెలియవు. కేవలం గ్లామర్ నన్ను ఆకర్షించింది. పిచ్చి వ్యామోహంలో నా దేహాన్ని పూనా బదిలీ చేశాను. ఎంతో కష్టపడితే గాని రజనీష్ ఆశ్రమంలో నాకు ప్రవేశం లభించింది కాదు. అక్కడ ప్రవేశం లభించడం అంటే స్వర్గానికి పాస్‌పోర్టు లభించడమే. అది అప్సరసల నిలయం. ఒక ఫారిన్ వనిత నన్ను కరుణించి తన బాయ్‌ఫ్రెండ్‌గా (టెంపరరీ) నన్ను పరిచయం చేసింది. భగవాన్ అనుగ్రహం వల్ల నామెడలో ఒక లాకెట్ వచ్చిపడ్డది. నా డ్రెస్ మారింది. అడ్రసు మారింది. అంటే నేను అక్షరాల రజనీష్ ముద్రపడ్డ సన్యాసిని అయినాను. రజనీష్ ఆశ్రమం యువతీ యువకుల స్వేచ్ఛా ప్రణయానికి స్వర్గధామం అని తెలిసింది.

ఒక ఏడాది కాలం పగలే వెన్నెలగా సాగింది. చీకటి తెలియదు. ఆ కాలంలో నేర్చిన యోగం లేదు. అబ్బిన జ్ఞానం అసలు లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. దాదాపు అందరి పరిస్థితి అంతే. కొత్తగా నాలో జ్ఞానద్వారాలు ఏవీ తెరుచుకోలేదు. అప్పుడప్పుడు భగవాన్ ప్రసంగాలు వినడం – ఊగి, తూగి, పడిపోవడం. అట్లా పడాలని మిగతా సన్యాసులు చెప్పారు. ఒకరు ఏది చేస్తే అందరూ అదే ఇమిటేట్ చేస్తారు – గొర్రెల మంద. కుడితిలో పడ్డ ఎలుకలా అయింది నా బ్రతుకు. గేటుదాటి బయటకు పోవడానికి వీల్లేదు. ఓపెన్ జైలు జీవితం. ఒకసారి ఓ గరల్ ఫ్రెండ్‌తో కలిసి భగవాన్ దర్శనం చేసుకున్నాను. 'సెలబ్రేట్, ఎంజాయ్' అని రెండు మాటలు ఉపదేశించాడు భగవాన్. "life is a

celebration" అనేది ఆశ్రమ మకుటం. ప్రక్కన ఉన్న ఏ సన్యాసినికో ఏదో చెప్పి పంపేవాడు.

పూనాలో రజనీష్ ఆశ్రమం చాలా ప్రసిద్ధం. రోజూ విదేశాల నుండి భక్తులు, ఎక్కువగా హిప్పీలు దిగుతుండేవారు. పూనాలోని రెస్టారెంట్లు, లాడ్జీలు బిజీబిజీ. అక్కడ రోజూ కామోత్సవమే. పూనా పరిసరాలలో ఇంకా చాలా యోగకేంద్రాలు ఉన్నాయని తర్వాత తెలిసింది. ఆశ్రమాలూ ఉన్నాయి. అక్కడక్కడ నిజమైన యోగులు ఉన్నారు. అక్కడ యోగం, మెడిటేషన్ నేర్పుతారు. అయితే వాటి వేటికీ ప్రచారం లేదు, ఆదరణ లేదు జనాకర్షణ లేదు.

రజనీష్ ఆశ్రమానికి రెండు మైళ్ల ఎగువన, బొంబాయి హైవే మీద ఒక ఆశ్రమం ఉంది ... దాని పేరు **'సప్త పర్ణి'**. ఆ పేరులోనే 'కనిపించని' ఆధ్యాత్మికత ఉంది. హృదయాన్ని స్పందింప చేసే గుణం ఉంది. దానిని నిర్వహిస్తున్న స్వామిజీ చాలా నిరాడంబరంగా, సరదాగా, సంసార పక్షంగా ఉంటాడని విన్నాను. ఆయన కాషాయ గౌనులు, లాల్చీలు వేసుకోడట. పక్కా మోడరన్. అసలు ఆయన్ని చూచిన వారెవరూ యోగి అనుకోరు. 'జ్ఞాని' అనరు. అసలుకి ఫిలాసఫర్ అనీ ముద్ర వేయరు. విలక్షణమైన, విశిష్టమైన వ్యక్తి విమలానంద గురు. రజనీష్ ఆశ్రమంలో చాలా మంది ఆయన గురించి చెప్పినప్పుడు ఒక విధమైన గగుర్పు కలిగింది, నాలో స్పందన మొదలైంది. ఎంత తొందరగా ఆయన్ని చూద్దామా అన్న ఆత్రుత. నాకు తగిన గురువు ఆయనేమో అన్న ఒక భావన. అంతరాత్మ అవునని ప్రోత్సహించింది. ఏ శిష్యుడికి ఏ గురువు వద్ద రాసి పెట్టి ఉందో ఎవరికి తెలుసు! గురుశిష్య బంధం జన్మాంతర సంబంధం కదా!

ఒకరోజున 'ధైర్యే సాహసే విజయం' అనుకుని రజనీష్ గారి ఆశ్రమం గేటు దాటాను. అది ఆశ్రమ క్రమశిక్షణకు వ్యతిరేకమని తెలుసు. దండన చాలా కఠినంగా ఉంటుందనీ తెలుసు. భగవాన్ ప్రతి సన్యాసిపైన ఇద్దరు యోగుల్ని, వేగుల్ని నియమిస్తాడు. తర్వాత గట్టిగా శిక్షవేస్తాడు. లాకెట్, డ్రస్ ఊడపీకి బయటకు పంపేస్తాడు. నియమాలు కఠినంగా పాటించకపోతే ఎవరికీ ఆశ్రమంలో ఉండే అర్హత ఉండదు.

'సప్త పర్ణి' వెతుక్కుంటూ వెళ్లాను. ఒక మోస్తరు బిల్డింగ్. ఆవరణలో రకరకాల చెట్లు. ప్రశాంతంగా ఉంది. విమలానంద వరండాలో ఈజీ చైర్‌లో కూర్చుని పేపరు చదువుతూ సిగరెట్ కాల్చుతున్నాడు. నాకు చురుక్కున కాలింది. స్వామి సిగరెట్ కాల్చడం ఏమిటి! రజనీష్‌కు అసలు ఏ వాసన పడదు. ఈయన

విమలానంద కాదేమో అనుకున్నాను. అంతలో ఎక్కడి నుండో ఫోన్ వచ్చింది. ఆయన ఫోన్‌లో మాట్లాడుతుంటే ఆయనే విమలానంద స్వామి అని కన్ఫర్మ్ అయింది.

లోపలికి వెళ్లి నా పేరు చెప్పి పరిచయం చేసుకున్నాను. ఆయన నవ్వి 'రజనీష్ బాధితుడివా?' అన్నారు. అందులో వ్యంగ్యం కన్న ఎక్కువగా సానుభూతి ఉంది.

"రా. కూర్చో" అని కుర్చీ చూపించాడు. నేను మొహమాట పడ్డమాట వాస్తవం. ఆయన గురువు. ఆయన ఎదురుగా కూర్చోవడం అమర్యాద కదా!

"నో ఫార్మాలిటీస్ బి సీటెడ్" అన్నారు. అంతలో ఇంట్లోంచి ఓ కుర్రాడు కాఫీ తెచ్చాడు రెండు కప్పులతో. ఒకటి తను తీసుకుని, ఒకటి నాకు ఆఫర్ చేశాడు.

ఇదేం ఆదరణ! తట్టుకోలేక ఉక్కిరి బిక్కిరైనాను.

"ఏవైనా డౌట్స్ ఉన్నాయా? రేపు వచ్చి కలువు. నేను ఫ్రీగానే ఉంటాను. అన్నట్లు ఆ లాకెట్ వేసుకు రాకు. నాకు అది చూస్తేనే ఎలర్జీ. అతని ఆశ్రమం యూనిఫాం వదలి మామూలు డ్రెస్‌లో రా. ఏ డ్రస్‌లో వచ్చినా నాకు అభ్యంతరం లేదు. అయినా రేపటి వరకు నీమెడలో ఆ లాకెట్ ఉండదులే" నవ్వుతూ అన్నాడు.

"ఇప్పటికే నువ్వు ఇక్కడికి వచ్చిన సమాచారం మీ భగవాన్‌కి తెలిసి ఉంటుంది. నిన్ను డిస్మిస్ చేయడం గ్యారంటీ! వస్తూ మిస్సుల్ని వెంట పెట్టుకురాకు. నాకు ఆడగాలి పడదు" అన్నాడు.

★ ★ ★

మళ్లీ ఆదివారం వరకు ఆశ్రమం వదలడం సాధ్యం కాలేదు. నాపైన నిఘా ఎక్కువైంది. నేను ఎగిరిపోయే పక్షినని తెలిసిపోయింది. మాల ధరించిన వారెవరినీ రజనీష్ వదలడు. ఆయన శిష్యులైన ఆడ, మగ అందరికీ తెలిసిన open secret అది. పైకి నవ్వుతూ జోకులేస్తూనే చూపులతో, మాటలతో కుళ్ల బొడుస్తాడు స్వామి. ప్రతి మనిషిని ఎక్స్‌రే తీస్తాడు. నా మీద ఇద్దరు అందమైన యువతుల్ని ప్రయోగించాడు. నేను ఆశ్రమం గోడ దూకి పోకుండా చూచే బాధ్యత వారిది. ఆ ఇద్దరూ క్షణం సేపు నన్ను విడిచి ఉండేవారు కారు. రాసుకు పూసుకు తిరుగుతూ కవ్విస్తూ కైపెక్కించేవారు.

పక్షి గూటిలో ఉన్నా ఊహల రెక్కలతో ఎగరగలదు. నా మనసు అలా రెక్కలు విదిల్చి ఎగరసాగింది. ఆలస్యం అయిన కొద్దీ ఆసక్తి పెరగసాగింది. అదీ

ఒక రకం విరహమే! విమలానంద రూపం నా హృదయంలో మరింతగా హత్తుకు పోసాగింది. రా రమ్మని పిలుస్తున్నట్లు అనిపిస్తోంది. ఈ లోగా ఆయన్ని అడగదలచు కున్న ప్రశ్నలు పాతికవరకు తయారు చేసి పెట్టుకున్నాను.

'జిజ్ఞాస ముందుపుట్టి తర్వాత నేను పుట్టాను'. కాగితం మీద రాస్తే, కాగితం ఎవరి కంటబడ్డా నా కొంప కొల్లేరవుతుంది, గుట్టు రట్టవుతుంది.

మళ్లీ ఆదివారం నాడు అవకాశం వచ్చింది. ఆదివారాల్లో చాలామంది సన్యాసులు బొంబాయి వెళతారు. పూనాలోనూ రెస్టారెంట్లకు పోయి ఫుడ్ తిని, తాగి జల్సా చేస్తారు. ఆదివారం ఆటవిడుపు. ఆశ్రమంలో ఉండిపోయేవారు నా వంటి పిరికి సన్యాసులు మాత్రమే. మడి కట్టుకుని బ్రతికేవారికి అక్కడ జీవితం నరకం!

నేను వెళ్లిన వేళావిశేషం ఏమో గాని విమలానంద ఇంట్లో లేరు. ఆయన ఆదివారం నాడు సిటీలోకి వెళ్లి పనులు చక్క బెట్టుకుంటారు. లైబ్రరీలకు వెళ్లి కనీసం పది, ఇరవై పుస్తకాలు వారానికి సరిపడా తెచ్చుకుంటారట. ఇంట్లో ఒకామె ఉంది. వెళ్లగానే ఆమె పలకరించింది. "రండి మీరు వస్తారని సార్ చెప్పారు" అని మర్యాదచేసి కాఫీ తెచ్చి ఇచ్చింది. ఆమె పేరు **నయనతార**. సన్నగా, శలాకలా ఉంది. గొప్ప అందగత్తె. సంస్కారం గల వనిత. విమలానందగారికి తగిన ఇల్లాలు, పెద్దగా చదువుకున్నట్లు అనిపించలేదు. ఆమెను చూడగానే నాకు 'అక్కా' అని పిలవాలనిపించింది.

'సిస్టర్' అని ఆప్యాయంగా పిలవడంతో ఆమె నన్ను తమ్ముడిగా భావించింది. ఆ ఇంటితో నాకు చనువు పెరిగింది. మా ఆశ్రమంలో జరిగిన 'పోలీసింగ్' గురించి విమలానంద చూచినట్లు వర్ణించారు. 'మరో రెండు మూడు రోజుల్లో నిన్ను పంపేస్తారు' అన్నారు. నా తల తిరిగింది. సరిగ్గా ఆయన చెప్పినట్లే జరిగింది.

నెలరోజుల్లో విమలానందతో ఆత్మీయత పెరిగింది. అంతకన్న నయనతార గారితో సాన్నిహిత్యం ఎక్కువైంది. అడపా తడపా కలిసి భోజనం చేయడంతో మరింత మైత్రి ఏర్పడ్డది. రజనీష్ ఆశ్రమంనుంచి బహిష్కరణ జరిగాక, విమలానంద గారి ఇంట్లోనే ఒక గది నాకు కేటాయించారు. తప్పనిసరి అయింది.

ఒకరోజున విమలానంద ఉన్నట్లుండి "నువ్వు నాకు నచ్చావయ్యా" అన్నారు. నా తలమీద పిడుగుపడ్డట్లయింది. ఆ పిడుగు పాటుకు నాపైన అమృత వర్షం కురిసింది. అమృత వర్షంలో తడిసి ముద్దయినాను. 'నయనతార' నన్ను చూచి నవ్వుకుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mahaa+Guru**

* * *